

దెబ్బతిన్న వరిపంటను పరిశీలిస్తున్న విఠల్‌రావు

ఎకరాకు రూ.50వేల పంట నష్టపరిహారం ఇవ్వాలి

» జడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావు

నవీపేట, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీవర్షాలు, వరదలతో గోదావరి పరివాహక ప్రాంతంలో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కోస్లీ, మిట్టాపూర్, యంచ, అల్లాపూర్, నందిగామ, బినోల, తుంగిని, నాళేశ్వర్ గ్రామాలలో గోదావరి వరదలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.35వేల వరకు పంటలపై పెట్టుబడి పెట్టగా పంటనష్టంతో చేతికి చిల్లిగవ్వ వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రుల ఒత్తిడితో శ్రీరాంసాగర్ నుంచి దిగువకు ఇన్‌ఫ్లోకు అనుకూలంగా నీటి విడుదల చేయకపోవడంతో గోదావరి బ్యాక్‌వాటర్ (మిగతా 8వ పేజీలో)

నేడు ఎస్సారెస్పీ ముంపు, వరద బాధితుల సమావేశం

నవీపేట, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రఘుపతిరెడ్డి గార్డెన్స్‌లో ఆదివారం ఎస్సారెస్పీ ముంపు, వరద బాధితులతో సమావేశం నిర్వహించనున్నట్లు న్యాయవాది, మాజీ డీఎస్పీ మనోహర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు జరిగే ఈ సమావేశానికి బోధన్, ముథోల్, ఆర్మూర్, నిర్మల్, బాన్సువాడ నియోజకవర్గాలకు చెందిన వరద, ముంపు గ్రామాల రైతులు హాజరు అవుతున్నట్లు పేర్కొన్నారు.

- పార్టీ నేతల్లో అంతర్గత విభేదాలు
- స్థానిక ఎన్నికల వేళ నేతల తలోదారి
- అభ్యర్థుల ఎంపికలో ఎవరికి వారే యమునా తీరే
- ఇంకా కొలిక్కిరాని ఆశావహుల జాబితా
- పార్టీ కార్యక్రమాలకు దూరంగా సీనియర్ నేతలు
- కేడర్‌లో నిరుత్సాహం
- ఎన్నికల్లో సత్తాచాటేందుకు బీజేపీ, బీఆర్ఎస్ వ్యూహాలు

కాంగ్రెస్‌లో అయోమయం



నేతల్లో కొరవడిన సమన్వయం

జిల్లా కాంగ్రెస్ పార్టీ సమన్వయలోపం కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు గెలిచి జిల్లా పరిషత్, మండల పరిషత్ స్థానాలను గెలుచుకోవాలనే లక్ష్యంతో ఉన్నా జిల్లాలో నేతల మధ్య అంతర్గత విభేధాలు పార్టీకి నష్టం చేకూర్చే అవకాశాలు ఉన్నాయి. పీసీసీ అధ్యక్షుడి సొంత జిల్లా కావడంతో జిల్లా పరిషత్‌పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నా సమన్వయ లోపం గెలుపు అవకాశాలను దెబ్బతీసే ప్రమాదం ఉంది. జిల్లాలో పెద్దనాయకులు ఉన్నప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహంపై ఇంకా ఎలాంటి సమీక్షలు నిర్వహించిన దాఖలాలు కనిపించడం లేదు.

నిజామాబాద్, అక్టోబరు4 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైనా అధికార కాంగ్రెస్ పార్టీలో మాత్రం ఆ జోష్ కనిపించడం లేదు. జడ్పీటీసీ అభ్యర్థుల ఎంపికకు ప్రతీ మండలం నుంచి ముగ్గురు చొప్పున పేర్లు ఇవ్వాలని స్వయంగా సీఎం ఆదేశాలు ఇచ్చినా జిల్లాలో ఇప్పటివరకు ఆ ప్రక్రియ పూర్తి కాలేదు. ప్రతీ మండలం నుంచి పోటీ చేయాలనుకునే ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటం జిల్లాలో ఎన్నికలు జరిగే నాలుగు నియోజకవర్గాలలో రెండు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు లేకపోవడం అభ్యర్థుల ఎంపికపై ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారు. జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు లేవు. మిగిలిన నాలుగు నియోజకవర్గాలైన బాల్కొండ, ఆర్మూర్, నిజామాబాద్ రూరల్, బోధన్ నియోజకవర్గాల్లో రెండు నియోజకవర్గాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఉండగా.. మిగిలిన రెండు నియోజకవర్గాల్లో నియోజకవర్గ ఇన్‌చార్జీలే ఎన్నికల బరిలో నిలిచే పార్టీ అభ్యర్థులను నిర్ణయించే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నియోజకవర్గ ఇన్‌చార్జీలు పంపిన జాబితాకు నేతలు ఆమోదం తెలుపుతారా లేదా అనే విషయం తేలాల్సి ఉంది.

నేతల తలోదారి..

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా జిల్లాలో మాత్రం ఆశించిన మేర ఎమ్మెల్యే సీట్లను సాధించలేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నేతల మధ్య సమన్వయ లోపమే ఓటమికి ప్రధాన కారణమైంది. పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ఆశించిన ఫలితాలు రాలేదు. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ స్థానాన్ని గెలుచుకోలేకపోయింది. జిల్లా కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా నాయకులు ఎవరూ లేకపోవడం జిల్లాలో నాయకత్వ లోపానికి కారణంగా తెలుస్తోంది. మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీలో అన్నీ తానై వ్యవహరిస్తున్నప్పటికీ ఆయనకు మంత్రివర్గంలో స్థానం లేకపోవడంతో ఆయన కొంత నిరాశగా ఉన్నారు. అయినప్పటికీ జిల్లా పార్టీ విషయాల్లో ఆయన కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఇతర నేతల నుంచి ఆయనకు సహకారం అంతంత మాత్రంగానే ఉండటంతో ఆశించిన ఫలితాలు రావడంలేదు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న మహేష్‌కుమార్ గౌడ్ జిల్లా పార్టీ విషయాల్లో అంటీ ముట్టనట్లుగా ఉంటున్నారు. ఆయన రాష్ట్రస్థాయి వ్యవహారాలు నిర్వహిస్తుండటంతో జిల్లాపార్టీ విషయంలో పెద్దగా కలగజేసుకోవడం (మిగతా 8వ పేజీలో)

దెబ్బతీసేలా విభేదాలు

పార్టీలోని జిల్లా నేతల్లోని అంతర్గత విభేదాలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో దెబ్బతీసేలా ఉన్నాయి. జిల్లా పరిషత్ చైర్మన్ స్థానంతోపాటు మెజార్టీ ఎంపీపీ స్థానాలను గెలుచుకోవాలనే ఆశలో ఉన్న అధికార పార్టీకి అంతర్గత విభేదాలు తీవ్రనష్టం చేసేలా అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా నేటికీ పార్టీలో విబేధాలు తగ్గడం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన తప్పులే మళ్లీ పార్టీ నేతలు చేస్తున్నారు. జిల్లాలో రెండు అసెంబ్లీ స్థానాలతోపాటు ఇటీవల జరిగిన పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలను, పార్లమెంట్ స్థానాన్ని గెలుచుకున్న బీజేపీ క్రమంగా బలపడుతోంది. బీఆర్ఎస్ సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలని దీటైన అభ్యర్థులను రంగంలోకి దింపే ప్రయత్నం చేస్తోంది.



ఇళ్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలి

» కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

సుభాష్‌నగర్, అక్టోబరు4 (ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయించాలని కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాకేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పునాది దశ వరకు నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను కలిసి వారికి మొదటి విడత బిల్లు మంజూరు అయ్యిందా అని ఆరా తీశారు. నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారులను కలిసి పనులు ప్రారంభించకపోవడానికి గల కారణాలు తెలుసుకున్నారు. లబ్ధిదారుల ఎంపిక, మంజూరీ ప్రక్రియలలో జాప్యానికి తావు లేకుండా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు నిర్మించుకునేందుకు అనేక మంది ఆసక్తి చూపుతున్నప్పటికీ, పట్టణ ప్రాంతాల్లో సైతం ఇందిరమ్మ ఇళ్లను అందించాలనే ప్రభుత్వ సంకల్పం మేరకు (మిగతా 8వ పేజీలో)



కలెక్టరేట్‌కు బ్యాలెట్ పత్రాలు

ఇందూరు, అక్టోబరు4(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో జిల్లా అధికార యంత్రాంగం ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమైంది. మొదట జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలు జరుగనుండగా వారం రోజుల వ్యవధిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం జిల్లాలోని మండలాలకు సంబంధించి గ్రామ పంచాయతీల వారిగా బ్యాలెట్‌పత్రాలను అధికారులు డీపీవో కార్యాలయంలో భద్రపరిచారు. గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాకు అనుగుణంగా సర్పంచ్, వార్డు మెంబర్ల వారిగా బ్యాలెట్ పత్రాలను ఇదివరకే ముద్రించగా ప్రింటింగ్ ప్రెస్‌ల నుంచి డీపీవో కార్యాలయానికి సిబ్బంది ద్వారా తరలించారు.

అధికారులకు శిక్షణ తరగతులు

ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలని స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో (మిగతా 8వ పేజీలో)



బతుకమ్మలను నిమజ్జనానికి తీసుకువెళ్తున్న మహిళలు

ఘనంగా బతుకమ్మ వేడుకలు

» దసరా తర్వాత సంబరాలు
» ప్రతీఏట ఎడపల్లిలో కొనసాగుతున్న ఆనవాయితీ



బతుకమ్మలతో ఒకచోటికి చేరిన మహిళలు

ఎడపల్లి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శనివారం సద్దుల బతుకమ్మ వేడుకలను గ్రామస్థులు, మహిళలు ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను తయారు చేసి బతుకమ్మ పాటలు పాడుతూ మహిళలు, యువతులు ఆడిపాడారు. దసరా తరువాత బతుకమ్మ పండుగను జరుపుకోవడంతో పుట్టింటి ఆడపడుచులు, అత్తింటి కోడళ్లు, బంధువులతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. తమ ఇంటి ముందు బతుకమ్మపండుగ చేసుకున్న అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా నిమజ్జనానికి తీసుకువెళ్తూ గ్రామంలోని దేశ్‌ముఖ్‌ల గడీ దగ్గర గల దాస్‌హనుమాన్ మందిరం వద్ద బతుకమ్మలను ఉంచి ఆడిపాడారు. ఆ తర్వాత గ్రామముఖద్వారం గైనిమీద బతుకమ్మలను (మిగతా 8వ పేజీలో)

పుష్కరాల ఏర్పాట్లకు నిధులివ్వండి

» కేంద్ర మంత్రికి లేఖ రాసిన రాజ్యసభ సభ్యుడు సురేష్‌రెడ్డి



ఇందూరు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): గోదావరి పుష్కరాలు సమీపిస్తున్న ందున ఏర్పాట్లు, అభివృద్ధి పనుల కోసం నిధులు ఇవ్వాలని ఎంపీ సురేష్ రెడ్డి కోరారు. ఈ మేరకు నిధుల కేటాయింపు కోసం కేంద్రమంత్రి గజేంద్రసింగ్ శేకావత్ కు లేఖ రాశారు. ప్రసాద్ (తీర్థయాత్ర పునరుజ్జీవనం, ఆధ్యాత్మిక వృద్ధి డ్రైవ్) పథకం కింద నిధుల కేటాయింపు కోసం విన్నవించారు. పుష్కరాలకు లక్షలాది మంది యాత్రికులు, భక్తులు శ్రీరాంసాగర్‌కు విచ్చేస్తారని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ (పోచంపాడ్) వద్ద మౌలిక సదుపాయాలతో పాటు రాముడు, శివాలయాల అభివృద్ధికి సహకరించాలని లేఖలో కోరారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది యాత్రికులు వచ్చే అవకాశం ఉన్నందునా ప్రసాద్ పథకం కింద నిధులు సమకూర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన లేఖలో పేర్కొన్నారు.



కనుమరుగవుతున్న పాడి గేదెలు

- క్రమంగా తగ్గిపోతున్న పశువుల సంఖ్య
- పాడి రైతులకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం కరువు

.... వివరాలు 7లో

ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాలపై డీఎంహెచ్‌వో సమీక్ష



సుభాష్‌నగర్, అక్టోబరు4 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాలపై డీఎంహెచ్‌వో రాజశ్రీ సమీక్ష నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో శనివారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతాశిశు ఆరోగ్య సేవలు వ్యాధినిరోధక టీకాలు సకాలంలో అందించడం సీజనల్‌వ్యాధులు, కీటకజనిత వ్యాధులను వ్యాప్తి చెందకుండా నియంత్రించడం తదితర కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్‌లో భాగంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న శిబిరాలను విజయవంతం చేసేలా సిబ్బంది పాల్గొనాలని అన్నారు. లెప్రసీ, ఎయిడ్స్ లాంటి వ్యాదులకు నిరంతరం ముందస్తు పరీక్షలు నిర్వహించి వ్యాదులను గుర్తించాలని అన్నారు. ప్రైవేటు ఆసుపత్రులన్నీ విధిగా రిజిస్ట్రేషన్, బయోమెడికల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ధృవీకరణ పొందిన తర్వాతే ఆరోగ్య సేవలు అందించాలని అన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు చేయొద్దని అన్నారు. కార్యక్రమంలో డీపీసీవో డాక్టర్ దేవినాగేశ్వరి, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ రమేష్, డాక్టర్ సమత, డీఐవో డాక్టర్ అశోక్, ప్రోగ్రాం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు

సుభాష్‌నగర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల సత్వరపరిష్కారం కోసం ప్రతీ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడిన దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన సందర్భంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని, ప్రజలు గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

అధ్వానంగా మారిన రహదారులు 7

ప్రయాణికులతో కిక్కిరిసిన బస్టాండ్

» బస్సులు లేక తప్పని ఇబ్బందులు
» గంటల తరబడి పడిగాపులు
» సీట్ల కోసం పాట్లు
» పండుగ తిరుగు ప్రయాణంలో అవస్థలు



బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

సుభాష్‌నగర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): దసరా పండుగ తిరుగు ప్రయాణంలో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. బస్సులు లేకపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. దసరా పండుగకు ఇంటికి వచ్చి తిరిగి పనిచేసే ప్రాంతాలకు, హాస్టళ్లకు, కాలేజీలకు వెళ్లడానికి బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శనివారం నిజామాబాద్ నగర ప్రధాన బస్టాండ్ ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. ఏ రూట్‌లో బస్సులను చూసినా ప్రయాణికులతో బస్సులన్నీ ఫుల్‌గా కనిపించాయి. ఒక్కోక్క బస్సులో 50 నుంచి 60 మంది ప్రయాణించాల్సి ఉండగా 90 నుంచి వందకు పైగా ప్రయాణికులు ప్రయాణించారు. బస్టాండ్ ప్రాంగణమంతా బస్సుల కోసం గంటల తరబడి వేచి చూశారు. పల్లెలకు వెళ్లాల్సిన బస్సులను ఇతర రూట్‌లలో నడపడంతో గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. దసరా పండుగ స్పెషల్ బస్సులన్నీ హైదరాబాద్ తదితర ప్రాంతాలకు ఆర్టీసీ యాజమాన్యం నడిపింది. హైదరాబాద్‌కు వెళ్లాల్సిన బస్సులు సైతం ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. అనుకున్న స్థాయికంటే ఎక్కువ మంది ప్రయాణికులు ప్రయాణించడంతో బస్సులు లేక ప్రయాణికులు గంటల తరబడి బస్టాండ్‌లో వేచి చూశారు. బస్సులు బస్టాండ్‌కు చేరుకునే లోపే సీట్ల కోసం తంటాలు పడ్డారు. బస్సులలో సైతం సీట్ల కోసం గొడవలు పడ్డారు. ఆర్టీసీ యాజమాన్యం ప్రయాణికులకు సరిపడా బస్సులను ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు ఆర్టీసీ సంస్థపై మండిపడ్డారు.



శోభాయాత్ర నిర్వహిస్తున్న నిర్వాహకులు

వైభవంగా మార్కండేయ దేవీమాత శోభాయాత్ర

నిజామాబాద్‌కల్చరల్, అక్టోబరు4 (ఆంధ్రజ్యోతి): పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన మార్కండేయ దేవాలయ దేవిమాత శోభాయాత్ర ఘనంగా సాగింది. శనివారం ఆలయం నుంచి డప్పువాయిద్యాల మధ్య శోభాయాత్ర ప్రారంభమైంది. ప్రత్యేకంగా అలంకరించిన హంస వాహనంపై దేవీమాతను ఉంచి నగర పూరవీధులగుండా ఊరేగింపును జరిపారు. భక్తుల మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘ అధ్యక్షుడు దత్తాద్రి, ప్రధాన కార్యదర్శి భూమేశ్వర్, కోశాధికారి మోర సాయిలు, కార్యవర్గ సభ్యులు సత్యపాల్, రవి, మహేష్, రఘు, గణేష్, గంగాప్రసాద్, రాజేందర్, యువజన అధ్యక్షుడు శ్రీనివాస్, యాదగిరి, హన్మాండ్లు, తదితరులు ఉన్నారు.

తగ్గిన సోయా దిగుబడి

» ధర లేక ఇబ్బందుల్లో రైతులు
» సిండికేట్‌గా మారిన వ్యాపారులు
» వైరస్‌తో దెబ్బతిన్న పంట
» పూతదశలో అధిక వర్షాలు

డొంకేశ్వర్,అక్టోబరు4(ఆంధ్రజ్యో): జిల్లాలో సోయాపంట సాగు దిగుబడి పడిపోయింది. దీనికితోడు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రస్తుతం పంట కోతలు ప్రారంభమయ్యాయి. వాతావరణ మార్పులు, తెగుళ్ల కారణంగా 6 నుంచి 7 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వాతావరణ పరిస్థితుల కారణంగా దిగుబడిపై ప్రభావం చూపింది. దీనికి తోడు కోత దశకు వచ్చిన సమయంలో వర్షాలు పడడంతో దిగుబడి సగానికి సగం తగ్గింది. మార్కెట్లో రైతులు ఆశించిన ధరలేక (మిగతా 8వ పేజీలో)



వైరస్ సోకిన సోయా పంట



మార్కెట్లో ధర లేదు..

• బద్దం రాజారెడ్డి, రైతు, నూత్‌పల్లి

ఈ ఏడాది సోయా పంటకు ధరలేదు. 2 ఎకరాల్లో సోయా పంట సాగు చేశాను. వాతావరణ మార్పుల కారణంగా దిగుబడి తగ్గింది. వ్యాపారులు సిండికేట్‌గా మారి రేటును తగ్గించేశారు. మార్కెట్లో ఉన్న రేటుతో రైతులకు పెట్టుబడులు కూడా నిండని పరిస్థితి ఉంది. ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాల ద్వారా సోయాలను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి.

క్రైం సమాచారం

గ్రూప్ తగాదా..ఒకరిపై హత్యాయత్నం కేసు

కామారెడ్డిటౌన్, అక్టోబరు 04(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 2న రాత్రి జరిగిన గొడవకు సంబంధించి ఒకరిపై హత్యాయత్నం కేసు నమోదుచేశామని ఏఎస్‌పీ చైతన్యరెడ్డి తెలిపారు. శనివారం డీఎస్‌పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలు ఏఎస్పీ వెల్లడించారు. దసరా రోజు రాత్రి శాస్త్రి ఆదర్శ సంఘం వద్ద రెండు గ్రూపులు గొడవపడుతున్నాయని డయల్ 100కు సమాచారం రావడంతో పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకున్నారన్నారు. సంఘటన స్థలంలో పంపరి ప్రఫూల్ అనే వ్యక్తితో పాటు మరో ముగ్గురికి పొట్ట, వీపుభాగంలో గాయాలు కావడంతో వారిని వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించాచినట్లు వివరించారు. గతంలోనే ఉన్న పాత గొడవలతో రెండు గ్రూపులు గొడవపడగా సిదార్థ్ అనే వ్యక్తి గాజుముక్కతో ప్రఫూల్‌తో పాటు మరో ముగ్గురిపై దాడికి పాల్పడ్డాడని తెలిపారు. సిదార్థ్‌పై హత్యాయత్నం కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఇకమీదట రాత్రివేళలో గుమ్మిగూడడం, బైక్‌లపై విచ్చల విడిగా సంచరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏఎస్పీ చైతన్యరెడ్డి హెచ్చరించారు. సమావేశంలో పట్టణ సీఐ నరహరి, ఎస్సై నరేష్ తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

రాజంపేట, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): చెరువులో చేపల వేటకు వెళ్లి మండలంలోని పొందుర్తిలో ఓ వ్యక్తి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. పొందుర్తి గ్రామానికి చెందిన తుడుం భూపాల్(38) 8 సంవత్సరాల క్రితం అతని భార్య గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోవడంతో ఒంటరి వాడై మద్యానికి బానిసై తిరుగుతూ ఉండేవాడని చెప్పారు. అప్పుడప్పుడు జంగంపల్లి చెరువులో చేపలవేటకు వెళ్లేవాడని వివరించారు. అలాగే ఇంట్లో తల్లిదండ్రులకు, అన్నదమ్ములకు చెప్పకుండా చాలాసార్లు ఇతర ప్రాంతాలకు వెళ్లి రెండు, మూడు రోజులకు ఇంటికి తిరిగి వచ్చేవాడన్నారు. గత నెల 30న సాయంత్రం సైతం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిన భూపాల్ శనివారం ఉదయం భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామచెరువులో శవమై కనిపించాడని పేర్కొన్నారు. గ్రామస్థులు మృతదేహాన్ని చూసి కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్నారన్నారు. రెండు కాళ్లకు చేపల వల తట్టుకుని ఈత కొట్టడానికి వీలు లేకుండా చెరువులో మునిగి ఊపిరాడక మరణించాడని తెలిపారు. ఎవరిపైన అనుమానాలు లేవని మృతుడి సోదరుడు రవి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేశామన్నారు.

అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య


రాజయ్య(ఫైల్)

నవీపేట,అక్టోబరు4, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని తడగామ కాలనీకి చెందిన సిరిసాగర్ రాజయ్య(39) అప్పుల బాధ తాళలేక శుక్రవారం అర్ధ రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై తిరుపతి తెలిపారు. గతంలో ప్రైవేట్ ఉద్యోగం చేసిన రాజయ్య కొంతకాలంగా ఏ పని చేయడం లేదన్నారు. ఇంట్లో కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో దూలానికి లుంగీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్‌ఐ పేర్కొన్నారు. మృతుడికి తల్లి నాగమణి, భార్య అనితతో పాటు కుమార్తె, కుమారుడు ఉన్నారని, తల్లి నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం


మృతిచెందిన వ్యక్తి

భిక్కనూరు, అక్టోబరు4,(ఆంధ్రజ్యోతి): మండలంలోని బస్వాపూర్ శివారులో శనివారం తెల్లవారు జామున గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందినట్లు ఎస్సై ఆంజనేయులు శనివారం తెలిపారు. బస్వాపూర్ శివారులో జైకా హోటల్ వద్ద నడుచుకుంటూ వెళ్తున్న మతిస్థితిమితం లేని గుర్తుతెలియని వ్యక్తిని ఓ వాహనం ఢీకొనడంతో తీవ్రగాయాలతో అక్కడిక్కడే మృతిచెందినట్లు ఎస్సై వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. మృతుడిని గుర్తుపడితే 8712686154కు సమాచారంఇవ్వాలన్నారు.

వన్నెల్(బి) శివారులో మృతదేహం లభ్యం

ముప్కాల్ , అక్టోబరు, 4(ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండలంలోని వన్నెల్ (బి) శివారులోని వరద కాలువలో గుర్తు తెలియని వ్యక్తి(37) మృతదేహం లభ్యమైనట్లు బాల్కొండ ఎస్సై శైలేందర్ తెలిపారు. వన్నెల్(బి) నుంచి పడిగెల్ వెళ్లే దారిలోని మృతదేహం లభ్యమైందని చెప్పారు. మృతుడు తెల్లని షర్టు, బ్లాక్ కలర్ ప్యాంటు, తెల్లని ఆఫ్‌బనియన్, కుడిచేతికి నల్లని దారం, ఎర్రని రాఖీ కలిగి ఉన్నట్లు తెలిపారు. ఎవరైనా గుర్తిస్తే బాల్కొండ ఎస్సై 8712659860 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. మృతదేహాన్ని ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీలో ఉంచినట్లు వివరించారు.

మోర్తాడ్‌లో వ్యక్తి మృతి

మోర్తాడ్ , అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని గోవిందారెడ్డి కాలనీకి చెందిన లక్ష్మణ్(45) ఆకస్మికంగా మృతిచెందారు. శుక్రవారం రాత్రి అన్నం తిని పడుకున్నప్పుడు ఛాతిలో నొప్పితో బాధపడడంతో కుటుంబీకులు ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయ గా అప్పటికే మృతిచెందాడు.

చికిత్స చేయడంలో నిర్లక్ష్యం.. ఒకరి మృతి

కామారెడ్డిటౌన్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జీజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఒకరు మృతిచెందారు. మృతుడి కుటుంబీకుల కథనం ప్రకారం.. జిల్లాకేంద్రంలోని అయ్యప్పనగర్‌కు చెందిన ఎంబరి తిరుపతికి షుగర్, బీపీ తక్కువవడంతో శనివారం మధ్యాహ్నం చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. తిరుపతికి ఆక్సిజన్ అందకపోవడం తీవ్ర అస్వస్థతకుగురై సాయంత్రం తుదిశ్వాస విడిచాడు. డ్యూటీలో ఉన్న వైద్యుడి నిర్లక్ష్యం కారణంగానే తిరుపతి మృతిచెందాడని కుటుంబసభ్యులు ఆరోపించారు. పరిస్థితి విషమిస్తున్న మెరుగైన చికిత్స అందించడంలో వైద్యసిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని, అవసరమైనా ఆక్సిజన్‌ను ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నిస్తే ఆసుపత్రిలో కాన్సంట్రేటర్ ఆక్సిజన్ అందుబాటులో లేదని పేర్కొన్నారని తెలిపారు. ఆక్సిజన్ అందుబాటులో లేకపోతే సాయంత్రం 5.30వరకు ఐసీయూలోకి తరలించకపోవడంతో మృతిచెందాడని, నిర్లక్ష్య వైద్యంపై తగిన విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు.

అంగన్‌వాడీ కేంద్రంలో చోరీ

ఎడపల్లి, అక్టోబరు 04 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రం పక్కనే ఉన్న తులసి టీచర్ అంగన్‌వాడీ కేంద్రంలో దొంగలు పడి బియ్యం, పాలు, గ్యాస్ సిలిండర్లు ఎత్తుకెళ్లారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించడంతో కేంద్రానికి తాళం వేసి ఉంచారు. సెలవులు పూర్తి కావడంతో అంగన్‌వాడీ కేంద్రం తీయడానికి వెళ్లిన అంగన్‌వాడీ టీచర్‌కు తలుపు తాళం పగలగొట్టి ఉండడంతో వెంటనే ఆమె పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికిచేరుకొనిపరిశీలించారు. సుమారు 110 కిలోల బియ్యం, 16 పాలప్యాకెట్లతోపాటు 2 గ్యాస్ సిలిండర్లను దొంగలు ఎత్తుకెళ్లినట్లు టీచర్ తెలిపారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి, దర్యాప్తు చేస్తున్నారు.

బాత్రూంలో జారిపడి ఆర్టీసీ కండక్టర్ మృతి

బాన్సువాడటౌన్, అక్టోబరు 04 (ఆంధ్రజ్యోతి): బాత్రూంలో జారిపడి కండక్టర్ మృతిచెందిన ఘటన బాన్సువాడ పట్టణంలో చోటు చేసుకుంది. ఎస్‌హెచ్‌వో అశోక్ కథనం ప్రకారం.. పిట్లం గ్రామానికి చెందిన బేగరి సాయవ్వ(49) బాన్సువాడలోని చైతన్య కాలనీలో ఇంట్లో నివాసం ఉంటుంది. శుక్రవారం రాత్రి బాత్రూం వెళ్లగా జారిపడింది. ఆమె తల వెనక, ఎడమ కంటి భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబీకులు స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. భర్త శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డీజే నిర్వాహకులపై కేసు

బాన్సువాడటౌన్, అక్టోబరు 04 (ఆంధ్రజ్యోతి): నిబంధనలు ఉల్లఘించి డీజే పెట్టిన నిర్వాహకులపై పోలీసులు కేసు నమోదుచేశారు. వారి వాహనాలను జప్తు చేసినట్లు ఎస్‌హెచ్‌వో అశోక్ తెలిపారు.

ఎస్సారెస్పీ గేట్ల మూసివేత

- ప్రాజెక్టులోకి 50 వేల క్యూసెక్కుల రాక
- 9 గేట్ల ద్వారా కొనసాగిన నీటి విడుదల
- మత్స్యకారుడి గల్లంతుతో మూసివేత

మెండోర, అక్టోబరు, 4(ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతం మహారాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రాజెక్టులోకి స్వల్పంగా 50 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుందని ప్రాజెక్టు ఎస్ఈ జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 2 లక్షల క్యూసెక్కుల వరద రావడంతో 39 వరద గేట్ల ద్వారా 1 లక్ష 92 వేల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలారు. మధ్యాహ్నం ప్రాజెక్టులోకి వరద తగ్గుముఖం పట్టడంతో ప్రాజెక్టు 30 వరద గేట్లను మూసివేశారు. 9 వరద గేట్ల ద్వారా 25వేల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. ఈ సీజన్ జూన్ 1వ తేదీ నుంచి ప్రాజెక్టులోకి 805 టీఎంసీల వరద చేరగా.. ప్రాజెక్టు వరద గేట్లు, ప్రధాన కాలువల ద్వారా 740 టీఎంసీల నీటిని విడుదల చేశామన్నారు. ప్రాజెక్టులో ప్రస్తుత నీటిమట్టం 1090 అడుగుల వరకు 79 టీఎంసీల నీటినిల్వ ఉందని ఎస్ఈ వెల్లడించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్ల వద్ద చేపలు పట్టడానికి వెళ్లిన మత్స్యకారుడు గల్లంతు కావడంతో ప్రాజెక్టు అధికారులు 9 వరద గేట్లను అధికారులు మూసివేశారు.


మత్స్యకారుడి గల్లంతుకు ముందు నీరు విడుదల చేస్తున్న దృశ్యం

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచాలి

వేల్పూర్, అక్టోబరు, 4(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని తెలంగాణ ఆదర్శ గ్రామ పంచాయితీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దాస్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని పడిగెల గ్రామంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద సమావేశమై మాట్లాడారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ వేతనాలు పెంచడంతో పాటు పర్మినెంట్ చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 6న జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రాలను అందజేసే కార్యక్రమం జయప్రదం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినందున మోదీ ప్రభుత్వం దానిని అమలు చేయాలన్నారు. మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక భావనతో ఉండడంతోనే వారి శ్రేయస్సును విస్మరిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సమస్యలను బహిరంగంగా వేలం వేస్తూ.. మరోదిక్కు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోర్డులతో కార్మికులకు మరణశాసనం విధిస్తుందన్నారు. 6న జరిగే కార్యక్రమాన్ని జీపీ, మున్సిపల్‌వర్కస్ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ ఆదర్శ పంచాయితీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ వేల్పూర్ మండల అధ్యక్షుడు నారటి లక్ష్మణ్, సభ్యులు తండి పోశన్న, లింగన్న, అర్గుల పోశన్న, బావన్న, రాజు, గంగముత్తవ్వ తదితరులు పాల్గొన్నారు.



వేల్పూర్‌లో కార్మికులతో కలిసి మాట్లాడుతున్న దాస్

ప్రమాదకరంగా గుంతలు


గుంతలతో ప్రమాదకరంగా తయారైన రహదారి

కోటగిరి,అక్టోబరు4(ఆంధ్రజ్యోతి): ఇటీవల వర్షాలకు రహదారులపై గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. కోటగిరి మండలంలోని బస్వాపూర్, గన్నారం మధ్యలో ఏర్పడిన గుంత ప్రమాదాల నిలయంగా మారింది. వాహనదారులు గుంతను గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారు. జుక్కల్, మద్నూర్, బీర్కూర్ మండలాల నుంచి వచ్చే ప్రయాణికులు బస్వాపూర్ మీదుగా బోధన్, నిజామాబాద్ ప్రాంతాలకు వెళ్తుంటారు. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. మరోవైపు పోతంగల్, కోటగిరి రహదారిలో జల్లాపల్లి సమీపంలోనూ ఏర్పడిన గుంత ఇలాగే ఉంది. ఆర్ అండ్ బీ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా గుంతలను పూడ్చాలని కోరుతున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల చెక్కు పంపిణీ


చెక్కును అందజేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

ఆర్మూర్ టౌన్, అక్టోబరు, 4(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 15వ వార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్ ఇందిరమ్మ ఇళ్ల చెక్కును పంపిణీ చేశారు. ఇటీవల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన లక్ష రూపాయల చెక్కును లబ్ధిదారుడికి ఆయన అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రవి, అజ్జు, రవికాంత్‌రెడ్డి, చంద్రన్న, తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు..అండగా ఉంటాం


నర్సయ్యను పరామర్శిస్తున్న రాష్ట్ర సహకార సంస్థ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి

కమ్మర్‌పల్లి, అక్టోబరు 4 :(ఆంధ్రజ్యోతి): కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్యను శనివారం రాష్ట్ర సహకార సంస్థ చై ర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి పరామర్శించారు. పాలెపు నర్సయ్యకు వారం రోజుల క్రితం గుండె సంబంధిత శస్త్రచికిత్స జర గడంతో మోహన్‌రెడ్డి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆందోళన చెందవద్దని అండగా ఉన్నామని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. మానాల మోహన్ రెడ్డి వెంట పార్టీ మండల అధ్యక్షుడు సుంకెట రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుచ్చన్న, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఏలేటి గంగాధర్, జిల్లా నాయకులు అబ్దుల్ రఫీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమేష్, చిన్నోల్ల రెడ్డి, కప్పదండి అశోక్, రాజేశ్వర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయలో ప్రవేశాలకు దరఖాస్తులు

వేల్పూర్ , అక్టోబరు, 4(ఆంధ్రజ్యోతి): పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో 9, 11వ తరగతులలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాంబాబు ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. 2025-26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, ప్రభుత్వం గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతూ మే 1, 2011 నుంచి 31, జులై 2013 మధ్య జన్మించిన వారు అర్హులన్నారు. అలాగే 11వ తరగతిలో ప్రవేశానికి ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతూ 01, జూన్ 2009 నుంచి 31, జులై 2011 మధ్య జన్మించినవారు అర్హులన్నారు. పదో తరగతి చదువుతున్న, నివాసం ఉంటున్న జిల్లా ఒకటే అయినప్పుడు విద్యార్థి జిల్లాస్థాయి మెరిట్ కోసం పరిగణిస్తారన్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థి ఓపెన్, గ్రామీణ కోట కింద, అలాగే పట్టణ ప్రాంత పాఠశాలల్లో విద్యార్థి అర్బన్ కోట కింద పరిగణిస్తారని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కాంగ్రెస్‌ను గెలిపించుకుంటాం


కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మండల అధ్యక్షుడు సుంకెట రవి

కమ్మర్‌పల్లి, అక్టోబరు4(ఆంధ్రజ్యోతి): త్వరలో జరుగనున్న కమ్మర్‌పల్లి మండల, జిల్లాపరిషత్ స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిష్ఠానం ఎంపిక చేసిన అభ్యర్థులను కలిసికట్టుగా గెలిపించుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంకెట రవి అన్నారు. శనివారం కమ్మర్‌పల్లి శివారులోని జగదంబాదేవి ఆలయంలో మండల కాంగ్రెస్ కార్యకర్తలతో ప్రత్యేక సవవేశం నిర్వహించారు. జడ్పీటీసీ, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్ పదవులను ఆశించే ముగ్గురు చొప్పున వ్యక్తుల పేర్లను అధిష్ఠానానికి పంపుతామని పేర్కొన్నారు. టీపీసీసీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్ మాట్లాడుతూ.. అధిష్ఠానం ఖరారు చేసిన వారు మాత్రమే పోటీలో ఉంటారని, టికెట్ రాని వారు నిరుత్సాపడకుండా అభ్యర్థిని గెలిపించుకోవడమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ఈ మేరకు ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఏలేటి గంగాధర్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ప్రవీన్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, సీనియర్ నాయకులు చిన్నోల్లరెడ్డి, అబ్దుల్ రఫీ, జైడి శ్రీనివాస్, దేవందర్, భాస్కర్, బుచ్చిమల్లయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.


ఆలూర్‌లో బతుకమ్మ ఆడి, నిమజ్జనానికి తీసుకెళ్తున్న దృశ్యం


మోర్తాడ్‌లో నిమజ్జనానికి తరలివెళ్తున్న మాజీ సర్పంచ్ భోగ ధరణి, మహిళలు


కలిగోట్‌లో బతుకమ్మలను నిమజ్జనానికి తీసుకెళ్తున్న మహిళలు, యువతులు

పోయిరా బతుకమ్మ.. మళ్లీ రా గౌరమ్మ

జిల్లాలోని పలు మండలాల్లో శనివారం సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలతో రంగు రంగుల బతుకమ్మలను అందంగా పేర్చి గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఉంచి, బతుకమ్మల చుట్టు పాటలు పాడుతూ ఆడారు. అనతరం సానిక చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. వెంట తెచ్చుకున్న అల్పాహారం ఆరగించారు. పోయిరా బతుకమ్మ.. మళ్లీ రా గౌరమ్మ అంటూ వేడుకున్నారు. పిల్లాజెల్లను చల్లంగా చూడు అంటూ ప్రార్థించారు.

- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్


బతుకమ్మలను నిమజ్జనానికి తీసుకెళ్తున్న ఎలాలవాడ మహిళలు

బాధితులకు పరామర్శ


మెండోరాలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న సునీల్‌కుమార్

మెండోర, అక్టోబరు, 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు బాధిత కుటుంబాలను కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా మండలకేంద్రానికి చెందిన తూర్పు భూమన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను, వెల్కటూర్ గ్రామానికి చెందిన పోషన్న కుమారుడు అనారోగ్యంతో మరణించగా.. వారి కుటుంబీకులను, సావెల్‌కు చెందిన నరేష్ దుబాయ్‌లో గుండెపోటుతో మరణించడంతో బాధితులను పరామర్శించారు. ఓదార్చి రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ మృతులకు రూ.5లక్షల పరిహారంఅందించడానికి కృషి చేస్తానన్నారు.

ఘనంగా దుర్గాదేవీ శోభాయాత్ర

జక్రాన్‌పల్లి, అక్టోబరు, 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం దుర్గాదేవి శోభాయాత్రను భక్తులు, మండపాల సభ్యులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. జక్రాన్‌పల్లి, అర్గుల్, నారాయణపేట్, లక్ష్మాపూర్, తొర్లికొండ, కొలిప్యాక్, మనోహరబాద్, కలిగోట్, పడకల్, కేశ్‌పల్లి, సికింద్రాపూర్ గ్రామాలలో శోభాయాత్రలు కన్నులపండువగా కొనసాగాయి. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక చెరువులలో నిమజ్జనం చేశారు. ఎస్సై ఎండీ మాలిక్ రహ్మాన్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం


విజేతలకు బహుమతులు అందజేస్తున్న అశోక్

వేల్పూర్, అక్టోబరు4(ఆంధ్రజ్యోతి): క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ప్రతీ జట్టు క్రీడాస్ఫూర్తిని చాటాలని టోర్నమెంట్ నిర్వాహకుడు, బీఆర్‌ఎస్ యూత్ మండలాధ్యక్షుడు అశోక్ అన్నారు. రెండు రోజులుగా వేల్పూర్‌లో కొనసాగిన సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. ఈ టోర్నీలో గెలుపొందిన జట్లకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు. క్రీడల వల్ల యువతకు మంచి వ్యాయమంతో పాటు శారీరక ధృఢత్వం ఏర్పడుతుందన్నారు. క్రీడల పోటీలను ప్రోత్సహించాలని ఇకముందు పోటీలు నిర్వహించేవారికి తన వంతు సహాయం ఉంటుందని అశోక్ తెలిపారు. అందరూ చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ టోర్నీలో మొదటిస్థానంలో గేంజ్, ద్వితీయ స్థానంలో జీకేఆర్‌ఎస్, తృతీయస్థానంలో ఆర్‌జీవై జట్లు నిలిచాయి. కార్యక్రమంలో ఆర్గనైజర్ మదన్, శ్రీకాంత్, నరేష్, దేని, సాయి, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పల్లకీసేవ

జక్రాన్‌పల్లి, అక్టోబరు, 4(ఆంధ్రజ్యోతి): తొర్లికొండలో శనివారం శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం ఉత్సవాలను భక్తులు, గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు కొండపైకి చేరుకున్నారు. అనంతరం స్వామివారి పల్లకీని భక్తులు కొండ చుట్టూ ఊరేగించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. పాడి పంటలను, పిల్లపాపలను చల్లంగా చూడు స్వామి అంటూ వేడుకున్నారు. ఆలయం ప్రాంగణం అంతా స్వామివారి గోవిందా.. గోవిందా నామస్రణతో మార్మోగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ విశిష్టతను పూజారులు భక్తులకు వివరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సంజీవ్ గౌడ్, బ్రాహ్మన్‌పల్లి సొసైటీ చైర్మన్ కాటిపల్ల నర్సారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, వీడీసీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


వేంకటేశ్వరస్వామి వారి సేవలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, వీడీసీ సభ్యులు, గ్రామస్థులు

యంచ గోదావరి బ్రిడ్జిపై భారీగా ట్రాఫిక్ జామ్

నవీపేట,అక్టోబరు4(ఆంధ్రజ్యోతి): మండలంలోని యంచ గోదావరి బ్రిడ్జిపై శనివారం ఉదయం సుమారు రెండు గంటల పాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా దుర్గాదేవి విగ్రహాలను జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి యంచ గోదావరిలో నిమజ్జనం చేయడానికి తరలించారు. ఈ సందర్భంగా దుర్గాదేవి విగ్రహాలను గోదావరిలో నిమజ్జనం చేయడానికి ఒక క్రేన్ సైతం అధికారులు అందుబాటులో ఉంచారు. అయితే ఒక పక్కన దుర్గాదేవి విగ్రహాలు నిమజ్జనం కొనసాగుతుండగా మరో వైపున నిజామాబాద్ నుంచి బాసర వైపు, బాసర వైపు నుంచి నిజామాబాద్ వైపు వచ్చే వాహనాలు సైతం బ్రిడ్జి మీదుగా రావడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో నవీపేట పోలీసులు గోదావరి బ్రిడ్జి వద్దకు చేరుకుని వాహనాలను ట్రాఫిక్ క్లియర్ చేశారు.


ట్రాఫిక్ అంతరాయంతో స్తంభించిన వాహనాల రాకపోకలు



మద్నూర్ మండలంలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలం పరిశీలిస్తున్న అధికారులు

మహిళల ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్

● డీఆర్‌డీవో సురేందర్

మద్నూర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : మహిళా శక్తి పథకంలో భాగంగా సోలార్ పవర్ ప్లాంట్ యూనిట్ ఏర్పాటుకు మద్నూర్ మండలంలోని మేనూర్, పెద్ద ఎక్లారా గ్రామ శివారులో లొకేషన్‌ను డీఆర్‌డీవో సురేందర్, సోలార్ కంపెనీ ప్రతినిధులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిఆర్‌డివో సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంఘాల కోసం సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు అవకాశం కల్పిస్తుందని తెలిపారు. ఆయనతో పాటు డీపీఎం సాయిలు, ఎపియం జగదీష్‌తో కలిసి పరిశీలించడం జరిగింది. పవర్ ప్లాంట్ యూనిట్ ఏర్పాటుకు గల అవకాశాలను కంపెనీ ప్రతినిధితో మాట్లాడడం జరిగింది.

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట



బీర్కూర్‌లో రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యుత్ సిబ్బంది

బీర్కూర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలో శనివారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యుత్ శాఖ సిబ్బంది పొలాలకు నేరుగా వెళ్లి రైతులను కలిశారు. విద్యుత్‌కు సంబంధించి పలు విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తమ వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లు తప్పనిసరిగా బిగించుకోవాలనీ సూచించారు. మోటార్ల వద్ద ఏమైనా విద్యుత్ సమస్యలు తలెత్తితే సొంతంగా మరమ్మత్తులు చేసుకోవద్దన్నారు. అలా చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. సమస్యలు తలెత్తితే 1912కు ఫోన్ చేయాలన్నారు. అనంతరం తమ సిబ్బంది వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ నరేష్, విద్యుత్ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



గోదావరి పరివాహక ప్రాంతంలో పాడి గేదెలు



డెయిరీ ఫాం నిర్వాహకులు సాగుచేస్తున్న పశుగ్రాసం

కనుమరుగవుతున్న పాడి గేదెలు

● పాడి రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలి

ఆర్మూర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): పల్లెల్లో పాడి గేదెలు కనుమరుగవుతున్నాయి. గతంలో ప్రతి గ్రామంలో వంద సంఖ్యలో ఉన్న పాడి పశువులు నేడు పదుల సంఖ్యలో ఉన్నాయంటే అతిశయోక్తికాదు. రైతులు వ్యవసాయానికి అనుబంధంగా పాడి పశువుల పెంపకంచేపట్టి అదనపు లాభాలు పొందేవారు. పాల విక్రయం ద్వారా ఆదాయంతో పాటు ఇంటిల్లిపాదికి శ్రేష్టమైన పాలు పెరుగు లభించేది. అంతేగాకుండా వ్యవసాయ భూముల సారవంతానికి పశువుల పేడ సమృద్ధిగా లభించేది. గతంలో ప్రతీ ఇంట పాడిపశువులు ఉండేవి. గ్రామాలలో పాడి పశువులు కనుమరుగైతే ప్రజలకు స్వచ్ఛమైన పాలకు పాడికి దూరం అవడమే గాకుండా పంటలకు పశువుల ఎరువు కొరత ఏర్పడుతుంది.

రైతులను ప్రోత్సహించాలి

ప్రభుత్వం పాడి రైతులకు ప్రోత్సాహం ఇవ్వాలి. రైతుల జీవనోపాధి కల్పించేందుకు పశుక్రాంతి పథకం ప్రవేశపెట్టారు. గతంలో పాడి పశువులు కొనుగోలుకు సబ్సిడీపై రుణాలు అందజేసేవారు. దీంతో అనేక గ్రామాల్లో రైతులు మహిళలు అర్థికాభివృద్ధి సాధించారు. ఇటీవల కాలంలో పాడు రైతులకు ప్రోత్సాహం కరువైంది. రైతులకు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడే చర్యలను చేపట్టకపోవడంతో రాను రాను పాడిపశువులు సంఖ్య గణనీయంగా త గ్గుతూ వచ్చింది. దీంతో ప్రజలు పాడికి దూరం కల్తీ పాలకు దగ్గర అవుతున్నారు. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పాడి పశువులు దర్శనమిస్తున్నాయి. ఇతర ప్రాంతాల్లో పాడిపశువులను పెంచే రైతులు ప్రత్యేకంగా పశుగ్రాసాన్ని పెంచడానికి కొంత భూమిని కేటాయించాల్సి వస్తుంది.

పశువులు పెంచే రైతులకు సమస్యలు

వ్యవసాయ భూములు ప్రియం కావడంతో పాడి పశువులను పెంచే రైతులు పచ్చిగడ్డి కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గడ్డి భూములు, అడవి భూములు తగ్గిపోవడంతో పశువులు మేపడానికి ఇబ్బందిగా మారింది. దీంతో పశువులను రోజంతా ఇంటివద్దే కట్టి ఉంచడంతో దాణాకు అదనంగా ఖర్చు అవుతుంది. పశువులకు ఇచ్చే దాణాలో అధిక శాతం పచ్చిగడ్డి వేస్తే రైతులకు దాణా ఖర్చు తగ్గుతుంది. చిన్న సన్నకారు రైతులు, భూమిలేని రైతులు దాణా, పచ్చిగడ్డి చాలినంత పశువులకు వే యకపోవడంతో పశువుల ఉత్పాదకత తగ్గిపోతుంది. పాడి పశువులను పెంచే ప్రతీ రైతు తమ పొలంలో కొంత గడ్డిజాతి పంటను సాగుచేకోవాలి. ఇతర పంటల సాగుపై ఏడాదికొక్కసారి వచ్చే ఆదాయం కన్నా పశువుల కోసం గడ్డి పెంచితే ఆదాయం ఎక్కువ వస్తోందని గుర్తించాలి.

పాడి పశువులతో ఆదాయం

వ్యవసాయానికి అనుబంధంగా పాడి పశువుల పెంపకం చేపడితే రైతులకు అదనంగా ఆదాయం లభిస్తోంది. ప్రభుత్వం పాడి గేదేల పెంపకానికి రైతులకు ప్రోత్సహం అందించాల్సిన అవసరం ఉంది. పాడి పశువుల పెంపకం పాల ఉత్పత్తుల తయారీపై యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఒక్క పాడి గేదేతో కుటుంబం ఎంతో జీవనోపాధి పొందుతుంది. పాడిగేదేలు కలిగి ఉన్న కుటుంబాలలో యువత పాడి పరిశ్రమపై ఆసక్తి పెంచుకుని డెయిరీ ఫారాలు ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందే అవకాశం ఉంది. గ్రామాలో కనుమరుగవుతున్న పాడి గేదేలు గ్రామ గ్రామాన పాల ప్యాకెట్లు సప్లయ్ వచ్చింది. గతంలో పొల్చితే గ్రామాలలో పాడి గేదెలు కనుమరుగవుతున్నాయి.

డెయిరీ ఫారాల ఏర్పాటుపై యువత ఆసక్తి

గ్రామాల్లో రైతులు వ్యక్తిగతంగా పాడి గేదెల పెంపకం మానుకుంటున్నప్పటికీ కొన్ని గ్రామాల్లో యువకులు డైరీ ఫారాలు ఏర్పాటు చేసుకొని స్వయం ఉపాధి పొందుతున్నారు. వీరికి ప్రభుత్వం సబ్సిడీపై పాడి గేదేలు అందజేసి కృత్రిమ గర్భదారణపై అవగాహన కల్పిస్తే అధిక పాలదిగుబడి సాధించే అవకాశం ఉంది.



డోంగ్లి బీజేపీ అధ్యక్షున్ని సన్మానించిన అరుణతార

డోంగ్లి బీజేపీ అధ్యక్షుడిగా అరుణ్ పటేల్

మద్నూర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): డోంగ్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా వుండే అరుణ్ పటేల్ నియమించారు. శనివారం కామారెడ్డి జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షురాలు జుక్కల్ మాజీ ఎమ్మెల్యే కుమారి అరుణతార డోంగ్లి అధ్యక్షుడికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డోంగ్లి మండల సింగిల్ విండో చైర్మన్ రామ్ పటేల్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్



నారాయణ కుటుంబాన్ని పరామర్శిస్తున్న వీజీ గౌడ్

ఇందల్వాయి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మిట్టపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ లక్కవత్రి నారాయణ ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ శనివారం కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆయన మృతి బాధాకరమన్నారు. ఆయన వెంట బీ ఆర్ ఎస్ నాయకులు ఏజీగౌడ్, నర్సయ్య, వెంకన్న, తదితరులు ఉన్నారు.

నారాయణ కుటుంబానికి ఆర్థిక సహాయం

గుండెపోటుతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నారాయణ కుటుంబానికి ఇందల్వాయి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ చింతలపల్లి కల్యాణిరెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ మేరకు శనివారం డిచ్‌పల్లి ప్రెస్‌క్లబ్ సభ్యులు 10వేల నగదును నారాయణ భార్య లక్ష్మికి అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో ప్రెస్ క్లబ్ సభ్యులు లోకాని గంగారాం, మురళి, నయీం, శోభన్ ఉన్నారు.



ఉర్సులో పాల్గొన్న వివిధ దర్గాల పీఠాధిపతులు, భక్తులు

మాల్తుమ్మెదలో భక్తి శ్రద్ధలతో ఉర్సు

● కులమతాలకతీతంగా భారీగా తరలివచ్చిన భక్తులు

నాగిరెడ్డిపేట, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాల్తుమ్మెద గేటు వద్ద గల సూఫీ షా మొహ్మద్ అబ్దుల్ వాహెద్ షత్తారీ ఉల్ ఖాద్రీ దర్గా ఉర్సు ఉత్సవాలు శుక్రవారం రాత్రి భక్తిశ్రద్ధలతో ఘనంగా జరి గాయి. దర్గా పీఠాధిపతి సూఫీషా మొహ్మద్ అబ్దుల్ రహీం ఖాద్రీ ఆధ్వర్యంలో ఈ దర్గా ఉత్సవాల జరిగాయి. ఈ ఉర్సు ఉత్సవాలలో సంగా రెడ్డి జిల్లా అన్నాసాగర్ దర్గా జాన షఫీన్ మొహమ్మద్ హుస్సేన్ షత్తారి ఉల్ ఖాద్రీ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై ఉర్సు ఉత్సవాలను నిర్వహిం చారు. ఖురాన్ పఠణంతో ఉర్సు ప్రారంభించారు. మాల్తు మ్మెద గ్రామా నికి చెందిన విఠల్ రెడ్డి, నర్సింహా రెడ్డి ఇంటి నుంచి గంధం, చాదర్‌లను బ్యాండ్ మేళాలతో గ్రామంలో ఊరేగింపుగా దర్గాకు తెచ్చి దర్గాపై సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం రాత్రి ఖవ్వాలీ కార్యక్రమం నిర్వహించారు. కుల, మతాలకు అతీతంగా వివిధ మండలాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌పేట్ దర్గా పీఠాధిపతి మొహమ్మద్ షరీఫోద్దీన్ ఖాద్రీ, నీలం రెడ్డి, రవితేజ రెడ్డి, ధీరజ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు న్యాయం చేయాలి

బాన్సువాడటౌన్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు సరైన న్యాయం చేయాలని మలి దశ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఉడుత గంగాధర్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యతను కల్పిస్తామని నమ్మబలికి తీరా అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఉద్యమకారులను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమకారులు చేసిన పోరాటాలు వెలకట్టలేనివన్నారు. ఉద్యమకారుల త్యాగాలు గుర్తించి వారికి సరైన న్యాయం చేకూర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు చందు తదితరులున్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ



బీర్కూర్‌లో పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి

బీర్కూర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మాజీ సర్పంచ్ సానెపు గంగారాంను శనివారం ఎమ్మెల్యే ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి పరామర్శించారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడు తున్న గంగారాం ఇటీవల ఆస్పత్రి నుంచి ఇంటికి వచ్చారు. అయితే మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి ఈ విషయం తెలుసుకుని గంగారాం ఇంటికి విచ్చేసి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితినీ అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఎన్నికల విధుల పట్ల అవగాహన ఉండాలి

● రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతుల్లో కలెక్టర్

నిజామాబాద్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ ఎన్నికలకు సంబంధించిన రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో శనివారం శిక్షణ తరగతులు నిర్వహించారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా ప్రకటన, పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, ఏజెంట్ల నియామకం, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్లచే అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకో వాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్‌వో లు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుంచే ప్రాదేశిక నియోజకవర్గ స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు సంబంధించి నోటిఫికేషన్‌లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు. నామి నేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని, సమయ పాలనను పక్కాగా పాటించాల న్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. అభ్యర్థి సహా ముగ్గు రిని మాత్రమే లోనికి అనుమతించాలని అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ కోసం అ భ్యర్థులు కాకుండా, వారి తరఫున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్ర త్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. నోటిఫికేషన్ జారీ చేయ డానికి ముందే మాక్ నామినేషన్ ప్రక్రియను నిర్వహించుకోవాలని, దీనివల్ల ఎన్నికల నిర్వహణలో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్త పడవచ్చని హితవు పలికారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఏమాత్రం సంకోచించకుండా పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.



బాన్సువాడలో దుర్గామాత విగ్రహం నిమజ్జనానికి ముందు భక్తులు

ఘనంగా దేవీ విగ్రహాల నిమజ్జనం

బాన్సువాడటౌన్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ పట్టణంలో దుర్గామాత విగ్రహాల నిమజ్జన కార్యక్రమం శుక్ర, శనివారం రెండు రోజుల పాటు సాగింది. వివిధ మండపాల నిర్వాహకులు అమ్మవారి శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారికి మంగళ హారతులతో ఘనంగా సాగనంపారు. బ్యాండ్, సౌండ్ సిస్టమ్‌ల పాటలపై చిన్నా, పెద్ద అందరూ కలిసి నృత్యాలు చేశారు. అనంతరం స్థానిక కల్కి చెరువులో నిమజ్జనం చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు, మహిళలు తదితరులున్నారు.



దుర్గామాతా నిమజ్జనోత్సవంలో పాల్గొన్న మహిళలు

అధ్వానంగా మారిన రహదారులు



డోంగ్లి మండల కేంద్రంలో అధ్వాన్నంగా రోడ్లు



వరదలకు మొరం తేలిన రోడ్లు

మద్నూర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మండలంలో కురిసిన వర్షాలతో వరదలకు రోడ్లన్నీ అధ్వానంగా మారాయి. గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదారులు గుంతలు పడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దశాబ్దాలుగా మరమ్మతులు చేపట్టకపోవడంతో చాలాచోట్ల తారు కొట్టుకుపోయి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డోంగ్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలకు వెళ్లి రహదారులు అధ్వానంగా మారి ప్రజలకు అసౌకర్యంగా మారాయి. వరదలకు రోడ్లపై నీళ్లు రావడంతో రహదారి కంకర తేలి పెద్ద గోతులుగా, ప్రమాదంగా కారంగా మారాయి. గత నెలలో మంజీర పరివాహక ప్రాంతంలోని 12 గ్రామాలలో వరద నీరు బ్యాక్ వాటర్ రావడంతో గ్రామా గ్రామాల్లోకి నీళ్లు రావడంతో పాటు రోడ్లన్నీ అందంగా మారాయి. డోంగ్లి మండల కేంద్రంలోని డోంగ్లి, మదన్ హిప్పర్గా, లింబూర్ మధ్య గుంతలు పడి అధ్వానంగా మారాయి. అధ్వానంగా మారిన రోడ్లపై ప్రయాణించా లంటే వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. గుంతలు పడిన రోడ్లలో నీళ్లు నిలిచిపోవడంతో రాత్రివేళ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతి నిధులు రోడ్ల మరమ్మతు పట్ల శ్రద్ధ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అపరిశుభ్రం.. బాసర గోదావరి తీరం

● నిమజ్జనం తర్వాత చెత్తాచెదారం

బాసర, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరి నదిలో శనివారం రోజున దుర్గామాత విగ్రహాల నిమజ్జనం పెద్ద ఎత్తున జరిగింది. నిర్మల్, నిజామాబాద్ జిల్లాలతో పాటు పొరుగున ఉన్న మహారాష్ట్ర నుంచి పదుల సంఖ్యలో దేవతామూర్తులను భక్తులు బాసరకు తెచ్చి గోదావరిలో వదిలారు. అయితే, ఈ నిమజ్జన కార్యక్రమం తర్వాత నది తీరం అపరిశుభ్రంగా మారింది. విగ్రహాలను నిమజ్జనం చేయడంతో పాటు, దీక్ష చేపట్టిన భక్తులు తాము ధరించిన దీక్షా వస్త్రాలను కూడా స్నానం చేసిన చోటనే వదిలివేయడంతో పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. ఒక వైపు నిమజ్జనం చేసిన విగ్రహాలు మరోవైపు వదిలేసిన దీక్ష దుస్తులు, ఇంకో వైపు పూజా ద్రవ్యాలు ఇలా నది తీరమంతా పారిశుధ్య లోపం తలెత్తింది. పేరుకుపోయిన చెత్తాచెదారంతో తీరం దుర్గంధంగా, అపరిశుభ్రంగా కనిపిస్తోంది.

● భక్తుల విన్నపం

గోదావరి నది తీరం అపరిశుభ్రంగా మారడంపై భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వేలాది మంది భక్తులు సరస్వతీ అమ్మవారి దర్శనం కోసం బాసరకు వస్తుంటారు. ఈ పారిశుధ్య లోపం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని భక్తులు చెబుతున్నారు. నది తీరాన్ని తక్షణమే శుభ్రం చేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు వెంటనే స్పందించాలని భక్తులు కోరుతున్నారు. లేదంటే ఈ చెత్తాచెదారం వల్ల పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగే ప్రమాదం ఉంది.



గోదావరి తీరంలో పరిస్థితి



స్నానాల ఘట్టాల మీద పేరుకుపోయిన విగ్రహాలు, ఇతర వస్తువులు

కాంగ్రెస్‌లో అయోమయం

(5వ పేజీ తరువాయి..)

లేదు. కార్పొరేషన్ చైర్మన్ పదవులు పొందిన నేతలు ఎవరికి వారే తమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పార్టీ కార్యక్రమాలకు అంతంత మాత్రంగానే హాజరవుతున్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డిని రాష్ట్రకోఆపరేటివ్ చైర్మన్‌గా నియమించారు. జిల్లా అధ్యక్షుడిగా కొత్తవారిని నియమిస్తారనే ప్రచారం జరుగుతుండ టంతో ఆయన పార్టీ వ్యవహారాల్లో మునపటిలా పాల్గొనడం లేదు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన సీనియర్ నాయకుడు గడుగు గంగా ధర్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. దళితుడైన తనకు రాష్ట్రస్థాయి చైర్మన్‌గా నియమిస్తారని ఆశించిన రాష్ట్ర వ్యవసాయ కమీషన్ సభ్యుడిగా నియమించ డంతో ఆయన పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉంటున్నారు. రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లుగా ఉన్న ఈరవత్రి అనిల్, అన్వేష్‌రెడ్డిలు అడపా దడపా జిల్లాకు వచ్చిపోతు న్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్‌బిన్ హుందాన్ కేవలం అర్బన్‌కే పరిమిత మయ్యారు.

సిద్ధంకాని ఆశావాహుల జాబితా

అధికార కాంగ్రెస్ పార్టీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపికకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఒక్కో స్థానానికి ముగ్గురు అభ్యర్థులను పంపాలని సూచించింది. కానీ జిల్లాలో మాత్రం ఇంకా ఆశావాహుల జాబితా సిద్ధం కాలేదు. ఆదివారం సాయంత్రానికి జాబితా అందజేయాలని పార్టీ చెప్పినప్పటికీ జిల్లాలో మాత్రం ఇంకా నేతల మధ్య సమన్వయం కుదరక జాబితా ఆలస్యమవుతున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా బాల్కొండ నియోజక వర్గంలో అభ్యర్థుల ఎంపిక విషయంలో నేతలు తలో పేరును సూచిస్తుండటంతో జాబితా ఆలస్యమవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. నిజామాబాద్ రూరల్, బోధన్ నియోజకవర్గాలలో అభ్యర్థుల ఎంపిక విషయంలో పెద్దగా ఇబ్బందులు ఉండే అవకాశాలు లేవు. ఆ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యేలు ఉండటంతో వారే అభ్యర్థులను నిర్ణయించే అవకాశం ఉంది. కానీ ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల్లో నియోజకవర్గ ఇంచార్జీలు ఉండటంతో వారే ఆశావాహుల జాబితాను సిద్ధం చేయాల్సి ఉంది. కానీ ఆ నియోజకవర్గాల్లో ఇతర నేతల ప్రమేయం వల్ల జాబితా సిద్ధం కావడం లేదు. ముఖ్యంగా బాల్కొండ నియోజకవర్గంలో ప్రస్తుతం నియోజకవర్గ ఇంచార్జీగా సునీల్‌రెడ్డి ఉండగా ఆ నియోజకవర్గం నుంచి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్‌లు ఉన్నారు. దీంతో కార్పొరేషన్ చైర్మన్లు సైతం తమ అనుచరుల పేర్లను సూచిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో నేతల మధ్య సమన్వయం కుదరక ఆశావాహుల జాబితా ఆలస్యమవుతున్నట్లు తెలుస్తుంది.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలి

(5వ పేజీ తరువాయి..)

మున్సిపాలిటీల పరిధిలో కూడా ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని, మంజూరీలు తెలుపబడిన వారందరూ ఇందిరమ్మ ఇళ్ల కట్టుకునేలా ప్రోత్సహించాలని, అవసరమైతే ఇందిరమ్మ కమిటీ సభ్యుల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేని లబ్ధిదారులకు మెప్మా ఆధ్వర్యంలో బ్యాంకు లింకేజీ కింద రుణం అందించేలా చొరవ చూపాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిని నిరంతరం పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించుకుంటూ ముందుకెళ్లాలని, నిర్ణీత లక్ష్యనికి అనుగుణంగా పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణాలు జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా, 600 చదరపు అడుగులకు మించకుండా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వం తరపున అందిస్తున్న తోడ్పాటు గురించి తెలియజేస్తూ, వారు నిర్మాణాలు చేపట్టేలా అవసరమైన సహకారం అందించాలని అన్నారు. ఆయా దశల ఇళ్ల నిర్మాణాలను అనుగుణంగా లబ్దిదారుల ఖాతాలలో బిల్లులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తాను తదుపరి తనిఖీలు జరిపే సమయానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. అలసత్వానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అభయహస్తం కాలనీ సందర్శించిన కలెక్టర్...

దుబ్బ ప్రాంతంలోని అభయహస్తం కాలనీని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం సందర్శించారు. ప్రభుత్వ అసైన్డ్ భూమిని పరిశీలించిన కలెక్టర్, జాయింట్ సర్వే జరిపి హద్దులను నిర్ధారించాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, డీ.ఈ నివర్తి, మున్సిపల్ టౌన్ ప్రాజెక్టు అధికారి రమేష్, నార్త్ తహసీల్దార్ విజయ్ కాంత్ తదితరులు ఉన్నారు.

ఎకరాకు రూ.50వేల పంట నష్టపరిహారం ఇవ్వాలి

(5వ పేజీ తరువాయి..)

పెరిగి పంటలు పూర్తిగా నీట మునిగాయని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో పంటల బీమా అమలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఆరు గ్యారంటీల అమలు పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తమ హామీలను పూర్తిగా విస్మరించిందని ఆయన ఆరోపించారు. రైతులకు క్వింటా ధాన్యానికి 500రూపాయల చొప్పున బోనస్ చెల్లించాలని, ఎకరాకు 15వేల రూపాయల చొప్పున రైతుబంధు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. వరదలతో దెబ్బతిన్న పంటల వివరాల గురించి బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్సింగ రావు, అబ్బన్న, రమేష్, లోకం నర్సయ్య, మోహన్, ప్రవీణ్ కుమార్, రవీందర్ రావు, సంజీవ్, గైని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌కు బ్యాలెట్ పత్రాలు

(5వ పేజీ తరువాయి..)

సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శనివారం రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో శిక్షణ తరగతులను నిర్వహించారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా ప్రకటన, పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, ఏజెంట్ల నియామకం, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్ల చేత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవోలు, ఆర్‌వోలు, ఏఆర్‌వోలు పాల్గొన్నారు.

తగ్గిన సోయా దిగుబడి

(5వ పేజీ తరువాయి..)

పోవడంతో రైతులు ఆ ందోళన చెందుతున్నారు. గత ఏడా దితో పోల్చుకుంటే సోయాపంట సాగు చాలా తగ్గింది. జిల్లా వ్యాప్తం గా 33603 వేల ఎకరాల్లో సోయా పంట సాగైంది. గత ఏడాది కంటే ఈ సంవత్సరం సోయాపంట కాత మంచిగా కాసింది. పూత సమయంలో వాతావరణ మార్పుల కారణంగా అధిక వర్షాలు కురవడంతో రైతులు నష్టపోయారు. ప్రస్తుతం సోయాలను అమ్మడానికి మార్కెట్లో గత ఏడాది క్వింటాల్‌కు 5500 ధర వరకు పలికిన ధర ప్రస్తుతం మార్కెట్లో ఎండబెట్టిన సోయాలకు 4311 ధర పలుకుతుంది. గ్రామాల్లో వ్యాపారులు 3500 నుంచి 3600 వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని రైతులు అంటున్నారు. దిగుబడి 13 క్వింటాళ్లు రావలసిన దిగుబడి ప్రస్తుతం 9 నుంచి 10 క్వింటాళ్లు వస్తుందని, మార్కెట్లో ధర లేక పెట్టుబడి ఖర్చులైనా నిండని పరిస్థితి ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. సోయాపంటకు సాగుచేయడానికి రైతులకు ఎకరాకు 25 వేల వరకు ఖర్చు అవుతుందని ఈ ధరతో పోట్చుకుంటే పంట పెట్టుబడి అయిన నిండితే బాగుండేదని రైతులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సోయాపంట ధర క్వింటాల్‌కు 7 వేల రూపాలయతో కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు

(5వ పేజీ తరువాయి..)

ఉంచి ఆడిపాడారు. అనంతరం అక్కడి నుంచి గ్రామ శివారులోని బిక్కుంట (బతుకమ్మ) చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. బతుకమ్మ పండుగలో చెరువు వద్ద గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పంచాయితీ కార్యదర్శి నాగరాజు సిబ్బందితో బతుకమ్మ చెరువు వద్ద విద్యుత్ దీపాలను, పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించారు.





ఎడపల్లిలో చెరువుకు బతుకమ్మను తీసుకెళ్తున్న మహిళలు

వెల్లి రావమ్మా.. దుర్గమ్మ

▸ నిమజ్జనానికి తరలివెళ్లిన దుర్గాదేవి ప్రతిమలు ▸ వాడవాడల్లో ఘనంగా శోభాయాత్ర



పద్మనగర్ రోడ్డు నం 2లో..



నిమజ్జనం చేస్తున్న భక్తులు



శోభాయాత్రలో పాల్గొన్న ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్

నిజామాబాద్‌కల్చరల్,అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు జరిపించుకున్న దుర్గాఅమ్మ వారు నిమజ్జనానికి తరలివెళ్లింది. శనివారం జిల్లా కేంద్రం తో పాటు వివిధ ప్రాంతాలలో కొలువుదీరిన అమ్మ వారు విగ్రహాలను నిమజ్జనానికి శోభాయాత్రగా బయలుదేరారు. మండపాల నుంచి ప్రత్యేక అలంకరణతో బయలుదేరిన శోభాయాత్రకు భక్తులు మంగళహారతులు, పూలతో ఘనస్వాగతం పలికారు. శోభాయాత్రలో భవాని దీక్షదారులు, భక్తులు బ్యాండ్ మేళాలు, డీజే సౌండ్స్ మధ్య నృత్యాలు చేస్తూ భక్తిని చాటుకున్నారు. పలు ప్రాంతాల్లో కోలాటాలు వేస్తూ అమ్మవారికి స్వాగతం పలికారు. పలు చోట్ల మండపాల వద్ద ఒకే రీతిలో దుస్తులు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ ఊరేగింపు నిర్వహించారు. దుర్గాదేవి ప్రతిమలు గ్రామ పరిధిలో ఉన్న చెరువులో నిమజ్జనం చేయగా భారీ విగ్రహాలను యంచ, ఉమ్మెడ, తదితర ప్రాంతాలలో నిమజ్జనం చేశారు. దుర్గాదేవి శోభా యాత్ర నిమ జ్జనంతో వాడవాడల్లో భక్తిభావం సంతరించుకుంది.

యువత దుర్గామాత నిమజ్జనంలో..

నిజామాబాద్ కల్చరల్: నవరాత్రి ఉత్సవాలను పురస్కరించు కొని ఇం దూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గా మాత విగ్రహాన్ని సంస్థ ప్రతినిధులు నిమజ్జనం చేశారు. గుర్బాబాది రోడ్‌లో గల సంస్థ కార్యాల యం నుంచి మేళ తాళాలతో దుర్గామాత శోభాయాత్రను నిర్వహించారు. బాసరలోని గోదావరి పుష్కరఘాట్ వద్ద అమ్మ వారిని శాస్త్రోక్తంగా నిమజ్జనం చేశా రు. ఈ కార్యక్రమంలో ఇందూరు యు వత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సాయిబాబు, కార్యదర్శి బాలకిషన్, కోశాధికారి జయదేవ్ వ్యాస్, గంగాధర్, జగన్మోహన్, రాజు,సందీప్, జంగంరాజు, మహిళలు పాల్గొ న్నారు.

మార్కండేయ దేవీమాత శోభాయాత్రలో పాల్గొన్న ఈరవత్రి అనిల్

నిజామాబాద్‌కల్చరల్:దేవినవరాత్రి ఉత్సవాలను పుర స్కరించుకొని జిల్లా కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో కొలువుదీరిన దేవిమాత శోభాయాత్రలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్‌కుమార్ పాల్గొని ప్రారంభించారు. శనివారం కోటగల్లిలోగల మార్కండేయ ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి దేవి అమ్మవారిని దర్శించుకొని ఊరేగింపును ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలంతా ఆయు రారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అదే విధంగా వివేకానంద కాలనీలో దేవీ శోభాయాత్రలో మురళీకృష్ణ,చెరుకు లక్ష్మన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు



వివేకానంద కాలనీలో నృత్యం చేస్తున్న భక్తులు

ఆపద సమయంలో అతివలకు అండగా షీ టీం

▸ దుర్గా నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్న షీ టీం బృందం ▸ సీపీ సాయిచైతన్య



సీపీ సాయిచైతన్య

ఇందూరు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆపద సమయంలో అతివలకు అండగా నిజామాబాదు షీటీం బృందం 24గంటలు అందుబాటులో ఉంటూ సేవలందిస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు. జిల్లాలో మహిళలు, చిన్నారుల భద్రతకై, రక్షణకై జిల్లా షీ టీం బృందం అందుబాటులో ఉంటూ సమస్యలను పరి ష్కరిస్తూ ప్రజల రక్షణకై విధులను నిర్వర్తిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ దుర్గా నవరాత్రి ఉత్సవాలలో రాత్రి సమయాలలో ఆకతాయిలు అల్లరి చేస్తూ మహిళలను వేధించిన సందర్భాలలో రెడ్ హ్యాండెడ్‌గా ఈ నెలలో 19 కేసులు నమోదు చేసినట్లు, షీ టీం బృందం ప్రత్యేకంగా రాత్రి సమ యా లలో రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశా లలో సంచరిస్తూ మహిళలను వేధిస్తున్న వారిపై దృష్టి సారించిందని తెలిపా రు. జిల్లా వ్యాప్తంగా నిజామాబాదు షీ టీం బృందాలు యువతు లకు,విద్యార్థిని విద్యా ర్థులకు, పని స్థలాలలో మహిళల కు ప్రత్యేకంగా 26 అవగాహన కార్య క్రమాలు నిర్వహించి చైతన్య పరచడం జరిగిందన్నారు. ఈసందర్భంగా సెప్టెంబరు నెలలో షీటీం బృందాల ద్వారా 11 ఈ పెట్టీ కేసుల నమోదు చేయడం జరిగిందని తెలిపారు.షీటీం బృందాలు గత నెలరోజులలో జిల్లా వ్యా ప్తంగా 80 హాట్‌స్పాట్‌లలో తనిఖీ చేయ డం జరిగిందన్నారు. షీటీం బృందం స భ్యులు చాకచక్యంగా వ్యవహరి స్తూ నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక బృం దంచే మహిళలకు రక్షణగా,మహిళలు వేధింపులకు గురి కాకుండా అడ్డుపడుతూ ఆకతా యిల పట్ల చట్టపరంగా వ్యవహరిస్తూఉందని తెలిపారు.7కౌన్సిలింగ్‌ల ద్వారా కేసుల లో పరిష్కారం చూపబడిందిఅని తెలిపారు. ఆపత్కాల సమయంలో నిజామాబాద్ షీ టీం బృందాలను సంప్రదించాలంటే 8712659795 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.26గ్రామాలలో కార్య క్రమాలు నిర్వహించి మహిళల పట్ల జరి గే నేరాలపై, చైల్డ్ మ్యా రేజ్, సైబర్ నేరాలపై, సోషల్ మీడియా నేరాల పై, చిన్నారులకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్‌లపై అవగాహనలు కల్పించి చైతన్యప రచడం జరిగిందని తెలియజేశారు. ఈ నెలలో మహిళల సమస్యలతో దాదాపు 7మొబైల్ ఫోన్ కాల్స్ వచ్చినట్లు వారికి తగి నసమస్య పరిష్కారానికి కృషిచేసినట్లు తెలిపారు. షీటీం బృంద సభ్యులు మహిళా ఆర్ఎస్‌ఐ స్రవంతి, హెడ్‌కానిస్టే బుళ్లు సు మతి, ఆశయ్యా, కానిస్టేబుల్ విగ్నేష్, శ్రీ కాంత్, నాగ రాజు, రేఖా రాణి, హరిత రా ణి, రాధిక మరియు మహిళా సిబ్బంది షీటీం సిబ్బంది తదితరులు పాల్గొన్నా రు. మహిళలకు, చిన్నారులకు రక్షణ గా నిజా మాబాదు పోలీస్ వ్యవస్థ 24 గంటలు అం దుబాటులో ఉంటూ సేవలందిస్తుందని హామీ ఇచ్చారు.

గాయత్రి షుగర్స్ వద్ద స్తంభించిన రాకపోకలు

సదాశివనగర్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): సదాశివనగర్‌లోని అడ్లూర్ ఎల్లారెడ్డి గాయత్రి షుగర్స్ సమీపంలో బ్రిడ్జి మరమ్మతులు కొనసాగు తున్నాయి. దీంతో 44వ జాతీయ రహదారి ఒకవైపు మూసివేసి మరోవైపు నుంచి రాకపోకలు కొనసాగించడంతో వాహ నాలు నిలిచిపోయాయి. ఒకవైపు నుంచి మాత్రమే రాకపోకలు ఉండటంతో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయి రవాణా స్థంబించిపోయింది. దీంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుమారు 2 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

హరీష్‌రావు సభకు తరలిరావాలి

లింగంపేట, అక్టోబర్4 (ఆంధ్రజ్యోతి): గాంధారి మండలకేంద్రంలో ఆదివారం నిర్వహించనున్న హరీష్‌రావు సభకు లింగంపేట మండలంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు తరలిరావాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో నాయకులు గన్నునాయక్, సాయిరాం, నర్సింలు, ముదాం సాయిలు, పార్టీ నాయకులు ఉన్నారు.

సమైక్య సంఘాల డాటా ఎంట్రీపై శిక్షణ

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబరు 4: ఎల్లారెడ్డి మున్సిపాలిటీ కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో శనివారం మేరీ పైచాన్ న్యూటెక్ యాప్‌పై సెర్ప్ డీపీఎం సుధాకర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంఘాల సమాచారం ఇందులో సులువుగా తెలుసుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో ఐబీ డీపీఎం శ్రీనివాస్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, లింగంపేట్, గాంధారి మండలాల సీసీలు, వీవోఏలు, కంప్యూటర్ ఆపరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు కలెక్టరేట్ ఎదుట ధర్నా

● ఐఎఫ్‌టీయూ

ఇందల్వాయి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి):ఈనెల 6వ తేదీన జిల్లా కలెక్టరేట్ ఎదుట ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు ఐఎఫ్‌టీయూ నాయకుడు జేపీ గంగాధర్ తెలిపారు. శనివారం డిచ్‌పల్లి మండల కేంద్రంలో మాట్లాడుతూ వివిధ సెక్టార్లలో ఉన్న నాన్‌టీచింగ్, టీచింగ్, అన్ని రంగాల కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.

రాష్ట్రస్థాయి ట్రెక్కింగ్ శిబిరాన్ని పూర్తి చేసిన ఎన్‌సీసీ కెడెట్లు

ఇందల్వాయి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): రాంపూర్ జెడ్పీహెచ్ఎస్ లో 9వ తరగతి చదువు తున్న ఎన్‌సీసీ కెడెట్లు బి.అభినయ్, అక్షయ్‌లు సెప్టెంబరు 25 నుంచి అక్టోబర్ 2 వరకు తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి ట్రెక్కింగ్ క్యాంపును విజయవంతంగా పూర్తి చేసినట్లు ఎన్‌సీసీ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు మాధవ్ కెడెట్లకు సర్టిఫికెట్లను ప్రధానం చేసి అభి నందనలు తెలిపారు.

రూరల్ ఎమ్మెల్యేకు పలువురి పరామర్శ



రూరల్ ఎమ్మెల్యే తల్లి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, బాజిరెడ్డి

సుభాష్‌నగర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఇటీవలే మాతృవియోగం పొందిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని శనివారం మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, తదితరులు పరామర్శించారు. బైపాస్ రోడ్‌లోని భూపతిరెడ్డి నివాసానికి వెళ్లిన నేతలు ఆయన మాతృమూర్తి లక్ష్మీనర్సవ్వ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి సైతం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పరామర్శించారు. నిజామాబాద్ రూరల్ నియోజక వర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు భూపతిరెడ్డిని పరామర్శించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి, మాజీ జెడ్పీటీసీ పుప్పాల శోభ, బ్రహ్మకుమారి సిస్టర్ సుజాత, పలు పీఏసీఎస్ చైర్మన్‌లు, ఏఎంసీ డైరెక్టర్లు, రూరల్ నియోజకవర్గానికి చెందిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, నాయకులు ఆయనను పరామర్శించారు.

మంచిప్ప 21 ప్యాకేజీ పనులు పూర్తి చేయాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ధర్పల్లి,అక్టోబరు4(ఆంధ్రజ్యోతి): మంచిప్ప 21 ప్యాకేజీ పనులు పూర్తి చేసి రూరల్ నియోజక వర్గంలోని 84వేల ఎకరాలకు నీళ్ల అందిం చాలని ధర్పల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభు త్వం 2018లో మోపాల్ మండలంలోని మంచిప్ప ప్రాజెక్టు నీటిని రూ. 2623 వేల కోట్ల అంచనావ్యయంతో నిర్మించ తలపెట్టిన 21 ప్యాకేజీ పనులు సకాలంలో పూర్తికాలేదని అన్నారు.2022లో వ్యయం ను రీవైజ్‌చేస్తూ రూ.3650 కోట్లకు పెంచిన ప్రభుత్వం వా టికి నిధులు కేటాయిం చలేదని అ న్నారు. మరో 2వేల కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశా రు. మధ్య లో అర్ధాంత రంగా ఆగిపో యిన 21 ప్యాకేజీ పనులకు తగిన నిదులు వెంటనే కేటాయించి పనులు పూర్తి చేయాలని రేవంత్‌రెడ్డి కాం గ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో బాలయ్య, భూ మేష్, చిన్నగంగాధర్, నర్సాగౌడ్, వంశీ, నర్స య్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్త పట్టుదలతో పని చేయాలి

▸ బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి పటేల్



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్

సుభాష్‌నగర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి):జిల్లా పరి షత్ పై కాశాయ జెండా ఎగరవేయాలని లక్ష్యానికి అనుగుణంగా ప్రతి ఒక్క కార్యకర్త పట్టుదలతో పని చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి పటేల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నిజామాబాద్ రూరల్ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, విజయానికి కృషి చేయాల్సిన విధానాలపై కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. మన వార్డులో మన గ్రామంలో మన మండలంలో బీజేపీ అభ్యర్థి గెలిస్తేనే పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్‌లుగా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ఇప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేదని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని కేవలం మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ వైఖరి పట్ల ప్రజలు, మహిళలు, రైతులు తీవ్ర నిరాశతో ఉన్నారని స్థానిక సంస్థల ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. దేశాన్ని అభి వృద్ధి పథంలో ముందు కు తీసుకె ళ్తున్న ప్రధాని మోదీకి మద్దతుగా ఉండా లని విశ్వాసంతో ప్రజలందరూ ఉన్నారని అన్నారు. బీజేపీ పార్టీ అభ్యర్థులను సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలను గెలి పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పద్మారెడ్డి, జగన్‌రెడ్డి, చింత శ్రీనివాస్‌రెడ్డి, రవి, గోపి, బీలోజి నాయక్, ఆనంద్, సందీప్, మండల స్థాయి బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాంపూర్(డి)లో రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం



పాల్గొన్న వీజీగౌడ్

ఇందల్వాయి,అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): రాంపూర్(డి) గ్రామంలోని రేణుక ఎల్లమ్మ 5వ వార్షికోత్సవ ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో వీజీగౌడ్ కు పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యు లు రమేష్‌గౌడ్, రామగౌడ్, నరేష్‌గౌడ్, స్వామిగౌడ్, కిషన్‌గౌడ్, నవీన్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, మహేష్‌గౌడ్, నడ్పి నర్సాగౌడ్, భో జాగౌడ్, తిర్మన్‌పల్లి మాజీ సర్పంచ్ గంగాగౌడ్, నాయకులు సాయిలు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

దేవి	: ఇడ్లీ కొట్టు (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్	: కాంతారా చాప్టర్-1 (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్	: కాంతారా చాప్టర్-1 (హిందీ) (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహాల్	: ఓజి (తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్

స్క్రీన్-1	: ఓజి (తెలుగు) (10.30, 1.30, 4.30, 7.30, 10.30)
స్క్రీన్-2	: కాంతారా చాప్టర్-1 (11.00)
	: ఇడ్లీ కొట్టు (1.50, 4.35, 10.35)
స్క్రీన్-3	: కాంతారా చాప్టర్-1 (1.30, 4.30, 7.30, 10.25)

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణుమాల్)

స్క్రీన్-1	: కాంతారా చాప్టర్-1 (9.00, 12.25, 3.50, 7.15, 10.40)
స్క్రీన్-2	: ఓజి (తెలుగు) (10.10, 1.20, 4.30, 7.40, 10.50)
స్క్రీన్-3	: కాంతారా చాప్టర్-1 (10.10, 7.35)
	: సన్నీ సంస్కారికి తులసీకుమారి (హిందీ) (1.35, 11.00)
	: ఇడ్లీ కొట్టు (4.30)
స్క్రీన్-4	: సన్నీ సంస్కారికి తులసీకుమారి (హిందీ) (10.05, 7.50)
	: కాంతారా చాప్టర్-1 (1.00)
	: మిరాయి (4.25)
	: ఇడ్లీ కొట్టు (10.45)



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.1,22,500	రూ.1,14,200	రూ.1550

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.170	రూ.260	రూ. 280
వెన్‌కాబ్(కిలో)	రూ.175	రూ.265	రూ. 285

